పెద్ద కథల పోటీలో మొదటి బహుమతి రూ. **1000**లు గెలుపొందిన కథ ప్రారంభం!

# గాయత్రి

## పెదపూడి రాజ్యలక్ష్మీదేవి

### అది రాజమండ్రి సెంట్రల్ జైలు

తోటి ఖైదీల మధ్య పడుకున్న గణపతి అటూ యిటూ పొర్లుతున్నాడేకానీ సముద్ర తరంగాల్లా మనస్సును కుదిపి వేస్తున్న ఆలోచనలు అతడిని నిద్రకు దూరం చేస్తున్నాయి.

ఎంతసేపటికీ నిద్రపట్టకపోయేసరికి పక్కమీద లేచి కూర్చున్నాడు గణపతి.

మనస్సునిండా చెప్పలేని వుద్వేగం. పట్టరాని ఆనందం. రేపే! తెల్లవారితే తన విడుదల!

పద్నాలుగు సంవత్సరాలు! ఎంతలో గడచిపోయాయి! తనకోసం రేపు గాయత్రీ మేడమ్ వస్తుందా? తను రాసిన వుత్తరం అంది వుంటుందా! ఏం చేస్తోందో ఎలావుందో? ఆవిడ రావాలన్నా మురారిగారు ఒప్పుకుంటారోలేదో! 'హంతకుడిని చూడటానికి ఎందుకు వెళ్ళడం' అని మందలిస్తారో ఏమో! ఎవరు వచ్చినా రాకపోయినా మామ్మవుంటే తనకోసం తప్పకవచ్చి వుండేది, ప్చ్! పద్నాలుగు సంవత్సరాలు బంగారంలాంటి కాలం ఎంతలో కరగిపోయింది. ఏ చీకూచింతా లేకుండా మామ్మ పెట్టిన తరవాణీ అన్నం పెరుగు ఆవకాయ వేసుకుతిని స్కూలుకు పరుగులు పెట్టే తను గాయత్రీ మేడమ్ కనుసన్నలలో మెలగాలని ఆమె మెప్పు పొందాలని నిరంతరం తాపత్రయపడే తను, ఆమె చిరునవ్వు నవ్వితే చాలు పరవశించిపోయే తను....అవి ఎంత అందమైన రోజులు! ఆ బంగారు కాలం మళ్ళీ తిరిగివస్తే ఎంత బాగుండును! కానీ రాదు అందమైన జ్ఞాపకాలు మాత్రం చిరకాలం మిగులుతాయి.

గత స్మృతుల సాలెగూడులో చిక్కుకుపోతూ ఆత్మావలోకనం చేసుకుంటున్న గణపతి మనస్సు వెనక్కి వెనక్కి యింకా వెనక్కి బాల్యంలోకి పరుగులు తీసింది.

*

గణపతి సంధ్యావందనం అప్పుడే పూర్తయింది. పీటమీంచి లేచి పట్టుపంచె విప్పేసి పొంటు, షర్టు తొడుక్కుని వాళ్ళ మామ్మ పెట్టిన తరవాణీ అన్నం తినేసి పుస్తకాలు పట్టుకుని వీధిలోకి వచ్చాడు.

ఆవేళ వాళ్ళ క్లాసుకి తెలుగు చెప్పడానికి ఒక కొత్త మేడమ్ వస్తుందని చెప్పారు. ఎలా వుంటుందో? నల్లగా....లావుగా ఎత్తుపళ్ళతో.... జుత్తు నెరిసిపోయి ముడతలు పడిన మొహంతో చేత్తో బెత్తం పట్టుకుని మంత్రగత్తెలా వుంటుంది కాబోలు. ఇంతవరకు తమ క్లాసుకి మొగమాష్టర్లే కాని ఆడ టీచర్లు ఎప్పుడూ రాలేదు.

ఆలోచిస్తూ నడుస్తున్న గణపతికి వెనుక నించి రామేశం పిలవడం వినిపించ లేదు.

"గణపతీ....గణపతీ....!" ఈ మారు మరింత గట్టిగా పిలిచాడు రామేశం.

గణపతి వెనక్కి తిరిగి చూసాడు.

"ఏమిట్రా గణపతీ - అంత పరధ్యానం....! పిలుస్తుంటే వినిపించుకోవేం! ఏ లోకంలో వున్నావు?" అంటూ వచ్చి కలిసాడు రామేశం.

"ఏదో ఆలోచిస్తూ నడుస్తుంటే వినిపించలేదు." నసిగాడు గణపతి.

"ఏమిట్రా అంత దీర్ఘాలోచన? దేన్ని గురించి?"

"ఈవేళ మనకి కొత్తమేడమ్ వస్తుందిటగా!" ఉపోద్ఘాతంగా అన్నాడు గణపతి.

"ఓహో! అందుకా అంత పరధ్యానం....!" హాస్యంగా అన్నాడు రామేశం. "కొత్త మేడమ్ ఎలా వుంటుందా అని ఆలోచిస్తున్నావేమిట్రా కొంపదీసి?"

"అవున్రా మన కొత్త మేడమ్ ఎలా వుంటుందో చెప్పనా?"

"ఎలా వుంటుందేమిటి?" కుతూహలంగా అన్నాడు రామేశం.

"ఎత్తుపళ్ళతో నల్లగా లావుగా నెరిసిపోయిన జుట్టుతో ముడతలు పడిన మొహంతో ముక్కుమీదికి జారిపోయిన దళసరి పాటి కళ్ళద్దాలతో మన వైపు కోపంగా చూస్తూ చీటికీ మాటికీ బెత్తం ఝుడిపిస్తూ వుంటుంది" తన మనో నేత్రం ముందు కనిపిస్తున్న కొత్తమేడమ్‌ని వర్ణించాడు

1. స్టెతస్కోప్ కనుగొన్నదెవరు ?




''పుట్టినది పెరిగినది తూర్పు గోదావరి జిల్లా-తునిలో. శ్రీవారు డా. పి. జీ. రామారావుగారు ఉత్కళ యూనివర్శిటీలో రీడర్ ఇన్ ఇంగ్లీష్, భువనేశ్వర్‌లో వుంటున్నాం.

నేను '71 సం॥లో ప్రారంభించి యిప్పటి దాకా రాసినవి పది నవలలు. నలభై అయిదు కథానికలు, ఎనభైనాలుగు వ్యాసాలు, రెండు వందల పన్నెండు కవితలు, నాలుగు నాటకాలు, కొన్ని ఆకాశవాణిలో ప్రసారమయ్యాయి. మరి కొన్ని వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

'76 సం॥ దీపావళి నవలల పోటీలో ద్వితీయ బహుమతికి అర్హమైన రచనగా నా నవల 'తెల్లవారని రాత్రి'ని ఎన్నుకుని నన్ను ప్రోత్సహించిన 'వనిత' తిరిగి యీనాడు కథానికల పోటీలో ప్రథమ బహుమతికి అర్హమైన రచనగా నా రచనను ఎన్నుకుని సాహితీ ప్రపంచంలో నాకొక విశిష్ట స్థానాన్ని కల్పించినందుకు 'వనిత'కి నా కృతజ్ఞతలు.

రాజ్యలక్ష్మీ దేవి



గణపతి.

"మహబాగా వర్ణించావురా గణపతీ! నీ వర్ణన వింటూంటే అచ్చం అలాగే వుంటుందేమో అనిపిస్తోందిరా!" అంటూ నవ్వేడు రామేశం.

ఈలోపల మరో ఇద్దరు స్నేహితులు వచ్చి కలిసారు.

"ఎందుకురా రామేశం అంతగా నవ్వుతున్నావు?" అని అడిగాడు రఘు.

"మరేమో మన గణపతి కొత్త మేడమ్‌ని వర్ణిస్తూంటే నవ్వొచ్చింది. నల్లగా రుబ్బురోలు పొత్రంలా ఎత్తుపళ్ళతో ముక్కు మీదికి జారిపోతున్న కళ్ళజోడుతో కోపంగా చూస్తూ బెత్తం ఝుళిపిస్తూ అబ్బ ఏం వర్ణించాడురా మన గణపతి," అంటూ మళ్ళీ నవ్వడం మొదలు పెట్టాడు రామేశం.

వాళ్ళు కూడా రామేశంతో పాటుగా జత కలిపి నవ్వుతూంటే కోపంగా చూసాడు గణపతి.

"ఎందుకలా నవ్వుతారు? పంతులమ్మ అంటే అలాగే వుంటుంది. నా చిన్నప్పుడు నేనో మేడమ్‌ని చూసాను. అచ్చం అలాగే వుండేది." అంటూ తన భావనని సమర్థించుకున్నాడు గణపతి.

వాళ్ళలో వాళ్ళు మాట్లాడుకుంటూ స్కూలుకి వెళ్ళేసరికి అప్పటికే ప్రేయర్ అయిపోవచ్చింది.

ప్రేయర్ అయ్యాక క్లాసుకి వెళ్ళి కూర్చున్నారు, కొత్తమేడమ్ కోసం కుతూహలంగా ఎదురు చూస్తూ.

ఎత్తుపళ్ళతో నల్లగా లావుగా నెరిసిపోయిన జుత్తుతో వున్న మేడమ్ కోసం ఎదురు చూస్తూ కూర్చున్న గణపతి చేతిలో పుస్తకంతో క్లాసులోకి వస్తున్న యువతిని చూసి అప్రతిభుడై పోయాడు.

గులాబీ పువ్వులా అతి సుకుమారంగా ముట్టుకుంటే కంది పోతుందేమో అనిపించే ఈవిడా కొత్తమేడమ్....!

కొత్తగా వచ్చే మేడమ్ ఎలా వుంటుందని తను వూహించాడు! కోపంగా చూస్తూ బెత్తం ఝుళిపిస్తూ....కాని ఎదురుగా కనిపిస్తున్న కొత్తమేడమ్ అందుకు పూర్తిగా భిన్నంగా వుందే! తను నిత్యం ఉపాసించే గాయత్రీదేవిలా తను అను నిత్యం ప్రార్థించే సరస్వతీ దేవిలా వెన్నెలకన్న చల్లగా నవ్వుతూ తెలిమంచులా తెల్లగా చేతిలో పుస్తకాలతో అబ్బ కొత్తమేడమ్ ఎంత అందంగా వుంది.

ఆలోచనల్లో మునిగి పోయిన గణపతి మేడమ్ అటెండెన్సు తీసుకోవడం కూడా గమనించలేదు.


"నెంబర్ థర్టీటూ....థర్టీటూ!" అని రెండు సార్లు పిలిచి సమాధానం రాకపోయేసరికి తల ఎత్తి "థర్టీటూ-ఎవరు? రాలేదా?" అంటూ సన్నటి గొంతుతో ప్రశ్నించింది మేడమ్.

గణపతి వీనుల కామె గొంతు జలతరంగిణిలా వినిపించి ఒక్క క్షణం తన్మయత్వం అనుభవించినా వెంటనే తన కర్తవ్యం గుర్తుకు వచ్చి లేచి నిలబడ్డాడు మేడమ్‌ని తదేకంగా చూస్తూ.

"నువ్వేనా థర్టీటూ...?" సూటిగా చూస్తూ అడిగింది మేడమ్.

అవున్నట్లు తల వూపాడు గణపతి.

"అటెండెన్స్ పిలుస్తుంటే ఏం చేస్తున్నావు?"




చిరుకోపంతో మందలించింది మేడమ్.

"నిద్రపోతున్నాడు." వెనుక బెంచీలోని ఎవరో రాలుగాయి సమాధానం.

"సైలెన్స్ ప్లీజ్!" డస్టర్‌తో బల్ల మీద కొట్టింది మేడమ్.

"నా క్లాసులో అలా అనవరంగా మాట్లాడకండి. నాకిష్టం వుండదు." అంటూ గణపతి వేపు తిరిగి "చెప్పు ఏమైంది నీకు? అటెండెన్స్ పిలుస్తుంటే ఎందుకు పలకలేదు?" అంది కోపంగా.

తెల్లగా బక్కపలచగా పొడుగ్గా వున్న గణపతి సమాధానం చెప్పకుండా అసలే పెద్దవైన కళ్ళను మరింత పెద్దవి చేసి వెర్రివాడిలా ఆమె వైపు చూస్తూ వుండిపోయాడు.

"నిన్నే! అడుగుతుంటే సమాధానం చెప్పవేం?"

గణపతి ఆలోచనా స్రవంతికి అంతరాయం కలిగింది ఎడమచెవి నొప్పి పుట్టడంతో.

"ఈ క్లాసులో మొద్దబ్బాయి ఎవరో నాకిప్పుడే తెలిసింది." అంది మేడమ్ గణపతి చెవి పట్టుకుని గట్టిగా మెలిపెడుతూ.

"మేడమ్! గణపతి మొద్దబ్బాయి కాదు వాడికీ వేళ ఏదో అయింది." మళ్ళీ వెనుక బెంచీ కీచుగా అరచింది.

మేడమ్ భ్రుకుటి ముడి పడింది.

అంతవరకు గణపతి చెవిని పిండుతున్న దల్లా చటుక్కున చెవిని వదిలేసింది.

నొప్పి జేసిన చెవిని చేత్తో తడుముకున్నాడు గణపతి.

"నీకేమైందేమిటి....ఈరోజు?" గణపతి కళ్ళలోకి సూటిగా చూస్తూ గద్దించింది మేడమ్.

కాని అది గణపతి చెవులకు గద్దింపులా వినిపించ లేదు. వీణ మీటినట్లుగా అనిపించింది.

"అలాగే తన కళ్ళలోకి చూస్తూ నిలబడి పోయిన గణపతిని చూసి, "ఏం మాట్లాడవేం... మాటలు రావా?" అంటూ చిరాగ్గా అంది మేడమ్.

"వచ్చు" అన్నట్లు తల వూపాడు గణపతి.

"మరి సమాధానం చెప్పవేం?"

గణపతి నోరు పెగల లేదు.

"నీ పేరు?"

అప్పటికి విడింది గణపతికి గొంతు.

"టి. గణపతి శాస్త్రి."

"టి అంటే?" గణపతి అన్న పేరు వినగానే మేడమ్ పెదవుల మీద చిరునవ్వు మెరిసింది.

కొంచం తడుముకున్నా వెంటనే నిలదొక్కుకుని, "తద్దినాల" అనగానే,

కొత్తమేడమ్‌తో పాటు క్లాసంతా ఫకాలుమని నవ్వేసారు.

"ఇంకేం అసలే గణపతి! అందులోనూ తద్దినాల గణపతి శాస్త్రి. పాపం ఎప్పుడూ తద్దినం భోజనాలే కాబోలు. ఇంకేం పని చేస్తుంది బుర్ర?" హేళనలో కొంచం హాస్యం కూడా మిళితం చేసింది మేడమ్.

క్లాసంతా మరోమారు ఘొల్లున నవ్వేసింది.

3. మాక్ కల్లమ్ కనిపెట్టిన విటమిన్ ఏది?

విటమిన్ బి, అమెరికా దేశస్థుడైన అతడు 1916లో కనుగొన్నారు.

గణపతికి అభిమానంతో కళ్ళనీళ్ళు తిరిగాయి. అంతేకాని మేడమ్ మీద కోపం మాత్రం రాలేదు.

"మీ నాన్నగారు ఏం చేస్తుంటారు?"

గణపతి మాట్లాడ లేదు.

"గణపతికి అమ్మా నాన్నా లేరు మేడమ్, వాడి చిన్నప్పుడే చచ్చిపోయారు." మళ్ళీ వెనుక బెంచీ వివరాలు అందజేసింది.

మేడమ్ హృదయం బాధతో ద్రవించింది.

"అయ్యో పాపం! మరి ఎవరి దగ్గర వుంటున్నావు?"

"వాడిని వాళ్ళ మామ్మే పెంచుకొస్తోంది మేడమ్."

"చదువు మీద కన్న యిలాంటి వాటిలోనే ఎక్కువ శ్రద్ధ వున్నట్లుంది వెనుక బెంచీకి," అంటున్న మేడమ్ కళ్ళలో ఎరుపుదనం తగ్గి ఆ కళ్ళు అతనిని దయగా చూడటం గమనించాడు గణపతి.

"చూడు గణపతీ! మరి మీ మామ్మకి జీవనోపాధి ఏమిటి?"

గణపతి నోరు యింత సేపటికి పెగిలింది,

"పొలం మీద ధాన్యం వస్తాయి మేడమ్, యింట్లో కొంత భాగం అద్దెకు యిచ్చాం."

"వాళ్ళ మామ్మ మా అందరి యిళ్ళలోనూ పనులు చేస్తూ వుంటుంది మేడమ్!" మళ్ళీ సమాధానం చెప్పింది వెనుక బెంచీ.

గణపతి సిగ్గుతో తలవంచు కున్నాడు.

మేడమ్ వెనుక బెంచీ వైపు చూసి, "కాయకష్టం చెయ్యడంలో తప్పేమీ లేదు. అవినీతి పనులు కాకుండా ఏ రకంగానైనా ధన సంపాదన చెయ్యవచ్చు." అంది గంభీరంగా.

గణపతి కళ్ళు తళతళ్ళాడాయి. కొత్త మేడమ్ తన మీద సానుభూతి చూపిస్తున్నందుకు.

మేడమ్ వెళ్ళి తన కుర్చీలో కూర్చుని తిరిగి అటెండెన్సు తీసుకోసాగింది.

"యస్ థర్టీటూ!" అని పిలవగానే యీమారు గణపతి వెంటనే, "ప్రెజెంట్ మేడమ్!" అనేసాడు.

"దట్స్ గుడ్; అలా పిలవగానే వెంటనే పలకాలి. లేకపోతే గణపతి బాడ్ బాయ్ అని అనుకుంటాను" అంది మేడమ్ నవ్వుతూ.

*

స్కూలు వదలగానే పుస్తకాలు తీసుకుని గబగబా యింటికి వెళ్ళాడు గణపతి.

వగర్చుకుంటూ వచ్చిన మనుమడిని చూసి, "వచ్చావా గణపతీ! కాళ్ళూ చేతులూ కడుక్కునిరా. రాత్రికని మినప రొట్టె కాల్చుకున్నాను, నీకూ ఓ ముక్క పెడతా, తిందువుగాని." అన్నారు నడవలో కూర్చుని విస్తళ్ళు కుడుతున్న సీతమ్మగారు.

"మామ్మా.... మామ్మా మరేమోనే యీ వేళ మాక్లాసుకి కొత్తమేడమ్ వచ్చిందే! ఎంత బాగుందను కున్నావ్! అచ్చం గాయత్రీదేవే అనుకో. చేతిలో పుస్తకాలు వుంటే సరస్వతీదేవిలా వుంది."

> **గుండెజబ్బు నివారణకు మందు!**
>
> రక్తం గడ్డలు కట్టడం ద్వారా ఏర్పడే గుండెజబ్బుల నివారణకు 'స్ట్రెప్టోకినాస్' అనే ఔషధాన్ని అమెరికన్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలోని కార్డియాక్ స్ట్రెస్‌లాబ్ డైరక్టర్ డా॥ జేమ్స్ ఫారెస్టర్ ఈ విషయం గురించి తెలియబరుస్తూ 'స్ట్రెప్టోకినాస్'ను ఇంజెక్షన్ మూలంగా ఇవ్వడం ద్వారా అరగంటలో రక్తంలోని గడ్డలను కరిగిస్తుందని, రోగికి గుండెపోటు వచ్చిన మూడు గంటల తర్వాత ఈ ఇంజెక్షన్ ఇచ్చినా రోగిని కాపాడవచ్చునని అన్నారు. అమెరికాలోను, పశ్చిమ జర్మనీలోను విరివిగా ఉపయోగంలో వున్న ఈ ఔషధం రక్తపు కదుములవల్ల ఏర్పడే గుండెపోటులను యాభై శాతం వరకు తగ్గిస్తున్నదట!

ఉత్సాహంగా కొత్త మేడమ్‌ని వర్ణించాడు గణపతి.

"ఏడిశావులే! గాయత్రీదేవినీ, సరస్వతీ దేవినీ మహా చూసినట్లు!" నవ్వుతూ కసిరారు సీతమ్మగారు.

"నిజంగా చూడకపోతేనేం మామ్మా! బొమ్మల్లో చూస్తూనే వుంటాంగా! మా కొత్తమేడమ్ అచ్చం అలాగే వుంటుంది. తెల్లగా పొడుగ్గా పెద్ద పెద్ద కళ్ళతో అందంగా తెల్లచీర కట్టుకుని పెద్ద జడతో వెన్నెల్లా చల్లగా హాయిగా నవ్వుతూ దయగా చూస్తూ అచ్చం గాయత్రీ దేవి రూపు దాల్చి వచ్చినట్లుగా వుంటుంది మామ్మా! నువ్వు మా మేడమ్‌ని చూడలేదు కనుక యిలా మాట్లాడుతున్నావు కాని చూస్తే నువ్వూ నాలాగే అనేదానివి." తన వాదనకి బలం చేకూర్చుకుంటూ అన్నాడు గణపతి,

తను ప్రతిదినం వుపాసించే గాయత్రీ దేవి ఎలా వుంటుందని భావించుకుంటున్నాడో అదే విధంగా గాయత్రీ మేడమ్ వుండేసరికి ఆమె రూపు గణపతి లేతహృదయంలో బలంగా ముద్రించుకు పోయింది,

"అలా గట్టా పిచ్చి సన్నాసీ అంత బాగుందా! సరే నువ్వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కురా" మరోసారి హెచ్చరించారు సీతమ్మగారు.

పెరట్లోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కుని కూర్చుని మామ్మ పెట్టిన మినప రొట్టెముక్క తినబోతుంటే అప్పుడు గుర్తుకు వచ్చింది గణపతికి, కొత్తమేడమ్ ధ్యాసలో పడి ఆపూట సంధ్యావందనం చెయ్యలేదన్న విషయం.

"మామ్మా గాయత్రీ జపం చేసివస్తా." అంటూ పీటమీంచి లేచి వెళ్ళాడు గణపతి.

"మా బాబే బంగారు కొండ! ఒక్కపూట కూడా గాయత్రిని జపించడం మరచిపోవు కదా! ఆ గాయత్రీదేవి నిన్ను చల్లగా చూస్తుందిరా గణపతీ!" అంటూ రొట్టెముక్క మీద పళ్ళెం బోర్లించి మనుమడి సంధ్యావందనానికి పంచపాత్ర సిద్ధం చెయ్యడానికి వెళ్ళారు సీతమ్మగారు.

సంధ్యావందనం చేసి వచ్చి గణపతి ఫలహారం చేస్తుంటే బయటినుంచి "సీతమ్మగారూ!" అంటూ ఎవరో పిలిచారు.

Vemuri ... Sastry ... RAMAKRISHNA ... SRIKAKULAM

సీతమ్మగారు బయటికి వెళ్ళి వాళ్ళతో మాట్లాడసాగారు.

గబగబా రొట్టెముక్క తినేసి మంచినీళ్ళు తాగి గణపతి కూడా వీధిలోకి వెళ్ళాడు.

వచ్చినదెవరో చూడగానే అతడి గుండె వేగంగా కొట్టుకుంది.

కరణంగారు, కొత్త మేడమ్!

"మీ యిల్లు యిదేనా-గణపతీ!" ఆశ్చర్యంగా అడిగింది మేడమ్.

అవునన్నట్లు నునుసిగ్గుతో తల వూపాడు గణపతి,

"మా గణపతి మీకు తెలుసామ్మా?" అని అడిగారు సీతమ్మగారు.

"నేను గణపతి క్లాసుకి తెలుగు చెపుతాను."

"మీ పేరేమిటమ్మా?"

4. యోగాసనాల చికిత్సా విధానానికి మూల పురుషుడు ఎవరు?

"గాయత్రి."

ఆ మాట వినగానే వులిక్కిపడ్డారు గణపతి.

కొత్త మేడమ్ పేరు తను నిత్యం జపించే గాయత్రా!

అతడి హృదయం పులకరించింది. వొడలంతా అంతకు ముందు ఎన్నడూ ఎరుగని వొక మధురానుభూతి మెరుపులా వ్యాపించింది.

వాటా చూసుకుని వద్దన్నా వినకుండా సీతమ్మగారి చేతిలో యాభైరూపాయలు పెట్టి మరునాడు వచ్చి చేరుతానని చెప్పి కరణం గారితో పాటు వెళ్ళిపోయింది గాయత్రి.

'కొత్తగా వచ్చిన గాయత్రికి సాయంగా వచ్చారు కాబోలు కరణం.' అనుకున్నారు గణపతి.

వాళ్ళు వెళ్ళిపోయాక గణపతి నూతిలో నీళ్ళు తోడి తెస్తే సీతమ్మగారు గాయత్రి వాటా శుభ్రంగా కడిగి ముగ్గులు పెట్టారు. గడపలకి పసుపు రాసి కుంకుమబొట్లు పెట్టారు.

గణపతి యిన్ని మామిడాకులు కోసుకు వచ్చి గుమ్మాలకు తోరణాలు కట్టారు.

ఆ రాత్రి మామ్మ చేసిన కంది పచ్చడి, చారుతో వేడి వేడి అన్నం తిని చదువుకుందుకు దావమీద కూర్చున్నారు గణపతి.

కళ్ళు అక్షరాలవైపు చూస్తున్నా మనస్సు మాత్రం కొత్త పంతులమ్మ గాయత్రి చుట్టూ పరిభ్రమిస్తోంది.


ఇక ఎప్పుడూ గాయత్రి మేడమ్ తమతోనే వుండిపోతుంది. తనకి తెలియనివి గాయత్రీ మేడమ్ చేత చెప్పించుకుంటాడు. క్లాసంతటికీ ఫస్టు వస్తాడు. తను గాయత్రిమేడమ్‌కి తోడుగా వుంటాడు. ఆవిడ తనని గుడ్‌బాయ్ అనాలి.

కళ్ళు పుస్తకంవైపు చూస్తున్నా ఒక్క ముక్క కూడా తలకెక్కడం లేదు. కళ్ళు కూడా మంద నారంభించేసరికి యింక లాభంలేదని పుస్తకం మూసేసి వచ్చి మామ్మ పక్కనేవున్న తన మంచం మీద పడుకున్నారు గణపతి.

"అదేమిట్రా గణపతీ అప్పుడే పడుకున్నావేం?" రోజూ రాత్రి చాలాసేపు చదువుకునే మనుమడు యింత వేగిరం పడుకోవడంతో ఆశ్చర్యంగా అడిగారు సీతమ్మగారు.

"నిద్రవస్తోంది." అన్నారు గణపతి.

అన్నాడే కాని రోజూ పడుకున్న పది




నిముషాల్లోనే గాఢ నిద్ర పట్టేసే గణపతికి ఆరోజు అలవాటుకి భిన్నంగా ఎంతో సేపటికోగాని నిద్ర పట్టనేలేదు.

కల్లో కూడా వాడికి గాయత్రీమేడమ్ కనిపించింది. తనకి చదువు చెబుతున్నట్లు, తను నీళ్ళుతోడి బాల్చీలో పోస్తూంటే ఆమె యింట్లోకి పట్టుకు వెడుతున్నట్లు తను ఆమెతోటాటు దర్జాగా నడిచి స్కూలుకి వెడుతున్నట్లు.

*

మర్నాడు వుదయం గణపతి స్నానం, సంధ్యావందనం పూర్తి చేసుకుని బయటికి వచ్చేసరికి వాకిట్లో ఆగిన రిక్షాలోంచి గాయత్రి దిగుతోంది.

గణపతి పరుగున వెళ్ళి గాయత్రి వారిస్తున్నా వినకుండా కొన్ని సామాన్లు తెచ్చి లోపలపెట్టారు. మిగతావి రిక్షావాడు తెచ్చి పెట్టాడు.

శుభ్రంగా కడిగి ముగ్గులతో కళకళ్ళాడుతున్న యింటిని చూసి ముచ్చటపడింది గాయత్రి.

"గుమ్మాలకి పసుపురాసి కుంకుమ బొట్లు కూడా పెట్టారే! మామిడాకుల తోరణాలు కూడా కట్టేరే! ఎవరు కట్టారు గణపతీ! నువ్వేనా?"

"అవును" అని ఒక్కక్షణం గాయత్రి కళ్ళలోకి చూసి మరుక్షణం నేల చూపులు చూసారు గణపతి.

"ఈవేళ శుభకార్యమేమీ కాదే! ఎందుకంత కష్టపడి కట్టావూ?" మధురంగా నవ్వుతూ అంది గాయత్రి.

గణపతికి వొళ్ళంతా చెమటలు పట్టేసాయి. నోట మాట రావడంలేదు.

గణపతికి దగ్గరగా వచ్చి నిలబడి నవ్వుతూ అంది గాయత్రి.

"మాట్లాడవేం గణపతీ! ఎందుకంత కష్టపడి కట్టావూ? సమాధానం చెప్పాలి తప్పదు."

"నా....నాకు మీ రంటే" అని గణపతి అంటూంటే సీతమ్మగారు వచ్చి మనుమడిని రక్షించారు.

"వచ్చారామ్మా! నిన్న మీరు వెళ్ళినప్పటి నుంచీ మా గణపతి హడావుడి అంతాయింతాకాదు. మా మేడమ్ వచ్చేసరికి యిల్లు అద్దంలా వుండాలి. అంటూ వొకటే గొడవ."

"ఆ విషయం తెలుస్తూనే వుంది." నవ్వుతూ అంది గాయత్రి.

"చాలా థ్యాంక్స్ మామ్మగారూ యిల్లంతా కడిగి ముగ్గులు పెట్టారు."

"మా గణపతి నీళ్లు తోడి తెస్తే నేను కడిగానమ్మా!" అంటూ చేతిలో వున్న కాఫీ గ్లాసు క్రిందపెట్టి, "కాఫీ తీసుకుని సామాను సర్దుకోండి గాయత్రిగారూ! నేను వెడతాను వంటవుతోంది."

5. పాశ్చాత్య వైద్య విధానానికి మూల పురుషుడు ఎవరు?

హిప్పోక్రటీస్. (క్రీ. పూ. 460-370)

అంటూ యింట్లోకి వెళ్ళారు సీతమ్మగారు.

"మీ మామ్మగారు కాఫీగ్లాసు క్రిందపెట్టా రెందుకు గణపతీ?" నెమ్మదిగా అడిగింది గాయత్రి.

గణపతి ఆశ్చర్యంగా చూసి, "మామ్మ మడికట్టుకుంది." అన్నాడు, క్రిందవున్న కాఫీగ్లాసు తీసి గాయత్రి చేతి కందిస్తూ.

"అవును సుమీ! మరచేపోయాను. మా మామ్మ ఎప్పుడో నా చిన్నతనంలో పోయింది. అంచేత యీ ఆచారాల సంగతి నాకంతగా తెలీదు." అంది కాఫీ రుచి చూస్తూ గాయత్రి.

గణపతి వూ కొట్టాడు.

కాఫీ తాగాక గాయత్రి సజ్జలో వస్తువులను అలమారులో సర్దుకోసాగింది.

గణపతికి తనేం చెయ్యాలో తోచక ఖాళీగ్లాసు తీసుకుని తమ యింట్లోకి వచ్చేసాడు.

వంటయ్యాక, "గణపతీ! మీ మేడమ్ని పిలుచుకురా రా! యీ పూటకి మనతోపాటే యింత తింటుంది." అన్నారు సీతమ్మగారు.

గణపతి గాయత్రి వాటావేపు వెళ్ళాడు.

తలుపు దగ్గరగా వేసివుంది.

మెల్లగా తలుపు తోసాడు.

తలుపు బార్లా తెరుచుకుంది.

గది మధ్యలో బెడ్డింగు పరచుకొని గాయత్రి పడుకుని వుంది.

ఒక చెయ్యి నడుముమీద వేసుకుని, వొత్తిగిలి పడుకున్న గాయత్రిని చూసే సరికి గణపతి మనస్సంతా ఏదోలా అయింది.

ఆమెను ఎలా పిలవాలో అర్థం కాలేదు.

మెళకువగా వుందా లేక నిద్రపోతోందా?

తలుపు చప్పుడు చేసాడు.

వెంటనే యిటు వొత్తిగిలింది గాయత్రి.

"నువ్వా గణపతీ రా రా!" అంటూ లేచి కూర్చోబోతూంటే గాయత్రి పమిటి జారిపోయింది.

గణపతి గుండె ఒక్కసారి కొట్టుకోవడం మానేసింది.

గాయత్రి వెంటనే పమిట భుజం మీదికి సర్దుకుంటూ, "ఏం గణపతీ యిలా వచ్చావు?" అంది నవ్వుతూ.

గణపతి నోరు తడారిపోయింది. నోటివెంట మాట రాలేదు.

గాయత్రి లేచి నిలబడి గణపతికి దగ్గరగా వచ్చింది.

"ఏం కావాలి గణపతీ?" మళ్ళీ ప్రశ్నించింది.

'అప్పటికీ గణపతి నోరు పెగలలేదు.'

ఈ లోపల సీతమ్మగారే వచ్చారు.

"వడ్డన అయిపోయింది, ఈ పూటకి మీరూ మాతోపాటే భోంచేయండమ్మా" అంటూ.

"ఎందుకండీ శ్రమ! ఉదయం టిఫిన్ చేసి వచ్చాను. నింపాదిగా రాత్రికి వండుకుంటాను." అది గాయత్రి.

"అలా కాదు. ఈపూటకి మాయింట్లో భోంచేసి తీరాలి." అని సీతమ్మగారు పట్టు పట్టడంతో యిక తప్పక బయలు దేరింది.

"ఆవిషయం చెప్పడానికేనా గణపతి వచ్చాడు. ఎంత సిగ్గండీ మీ మనుమడికి! వచ్చి నిలబడ్డాడు. ఎందుకొచ్చావు? ఏం కావాలి అంటే మాట్లాడడు." అంది గాయత్రి కిలకిలా నవ్వి.

సన్నటి సెలయేరు చిరునవ్వడి చేస్తూ పారుతున్నట్లు విభ్రాంతుడై చూసాడు గణపతి.




# కేశవర్ధిని...

## పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




**కేశవర్ధిని**

తలనూనె

కేశవర్ధిని ప్రోడక్ట్స్ మద్రాసు-600 087

OBM 8473/ TG

గణపతికీ గాయత్రికీ వి స్తళ్ళు వేసి వడ్డించారు సీతమ్మగారు.

గాయత్రీ మేడమ్ వం క్తిన కూర్చుని తినడానికి గణపతికి సిగ్గేసింది. కాని తప్పలేదు.

పప్పు, అరటికాయ ఆవపెట్టికూర, పులుసు, కొబ్బరికాయ పచ్చడి.

గాయత్రి నాజూకుగా మునివేళ్ళతో అన్నం తింటూంటే వోరగంట గమనించాడు గణపతి.

సన్నగా పొడుగ్గా ఎంత అందగా వున్నాయి గాయత్రీ మేడమ్ చేతి వేళ్ళు.

మునివేళ్ళతో అన్నం తీసుకుని నోట్లో పెట్టు కుంటున్న తీరు మరీ ఆకర్షించింది గణపతిని.

తమ వూళ్ళో ఆడపిల్లలు చ స్తే అలా తినలేరు. వి స్తళ్ళ ముందు కూర్చున్నారంటే వుపవాసం చేసిన వాళ్ళలా ఆవురావురు మంటూ తినేస్తారు.

గాయత్రి వేలికి వున్న ఎర్ర రాయి ఉంగరం తళుక్కుమని మెరుస్తోంది ఆమె భోంచేస్తుంటే.

"ఏమిట్రా గణపతీ? ఏమిటా పరధ్యానం? తిండి తినకుండా అలా కూర్చుండి పోయావు." అంటూ హెచ్చరించారు సీతమ్మగారు.

వులిక్కిపడి యీలోకంలోకి వచ్చిన గణపతి చేతిలోని ముద్ద నోట్లో పెట్టుకున్నాడు,

"గణపతికి ఆలోచనలు ఎక్కువనుకుంటాను." నవ్వుతూ అంది గాయత్రి. "ఇందాకా స్కూల్లో అటెండెన్సు పిలి స్తే ఎంతకీ పలకడు. చివరికి లేచి నిలబడి మూగనోము పట్టిన వాడిలా వుండి పోయాడు."

"అదేం ఖర్మరా గణపతీ! నిక్షేపంలా వుండే వాడివి. ఏగాలేనా పట్టుకోలేదుకదా! రేపు ఆది వారంనాడు దిగదుడిచి పంపిస్తానుండు" ఆదుర్దాగా అన్నారు సీతమ్మగారు.

కిలకిలా నవ్వింది గాయత్రి.

ముగ్ధుడైపోయాడు గణపతి.

వెన్నెట్లో పువ్వులు వెదజల్లినట్లు సన్నటి కొండవాగు గలగలా సవ్వడి చేస్తూ ప్రవ హిస్తున్నట్లు.

"అబ్బ! అసలు నవ్వు అనేది యింత అందంగా - మైకంలో పడేసే విధంగా వుంటుం దని తనకెప్పుడూ తెలీదు."

"గణపతికేమిటి గాలి సోకడమేమిటి. ఏదో ఆలోచిస్తూ కా స్త పరధ్యానంగా వున్నాడంతే! అంతేనా గణపతీ! లేకపోతే మీ మామ్మగారు నిన్ను మంత్రగాడి దగ్గరికి పంపించేలా వున్నారు."

"నాకేం గాలి .... బాగానే వున్నానే" గణపతి అన్నాడు కంగారుగా.

"అలా చెప్పు మీ మామ్మగారికి. రోజూ వుదయం కాస్సేపు వచ్చి కూర్చుని నీకు తెలియనివి చెప్పించుకో" గణపతివైపు సూటిగా చూస్తూ అంది గాయత్రి.

ఆమెనుండి చూపులు మరల్చుకుంటూ అలాగే అన్నట్లు తల వూపాడు గణపతి.

భోజనం అయ్యాక సీతమ్మగారికి ధన్యవాదాలు చెప్పి తన వాటాలోకి వెళ్ళిపోయింది గాయత్రి.

**మూగవారు కూడా**
**మాట్లాడవచ్చును !**

ఫిలడెల్ఫియాలోని థామస్ జెఫర్సన్ విశ్వ విద్యాలయం పరిశోధకబృందం వారు ఇప్పుడు మూగవారు కూడా మాట్లాడేందుకు వీలుగా కృత్రిమ స్వరపేటికను ఒకదానిని రూపొందిం చారు. ఇటువంటి సాధనం ప్రపంచంలో ఇదే ప్రథమం. బ్యాటరీలతో పని చేసే ఈ వస్తువు నాలుక కదలికల వల్ల సహజమైన స్వరపేటిక వలెనే శబ్దాలను సృష్టిస్తుంది. ఈ స్వరపేటిక నోరులోపల పైభాగంలో ఒక పళ్ళెం మీద అమర్చబడి వుంటుంది. ఇందులోని రెండు వైరు తీగలు దంతాలకు కలపబడతాయి. ఈ స్వరపేటిక మీటను నాలుక తాటించడంవల్ల 'ఆన్' చెయ్యవచ్చును, 'ఆఫ్' చెయ్యవచ్చును. ఈ స్వరపేటికలోని స్పీకర్ ద్వారా మాట వెలువడుతుంది.

అన్నం తిన్నాక మంచం మీద పడుకున్న గణ పతికి నేలమీద బెడ్డింగు పరచుకుని పడుకున్న గాయత్రీ మేడమ్ కళ్ళముందు కనిపించసాగింది.

"పాపం మేడమ్‌కి కుర్చీలేదు పడుకోవ డానికి మంచమైనాలేదు. పోనీ తన మంచం ఆవిడకి యిచ్చేస్తేనో....!"

ఆలోచన రావడమే తరువాయి ఒక్క వుదుటున మంచంమీంచి లేచి వంటింట్లో భోంచేస్తున్న మామ్మ దగ్గరికి వెళ్ళాడు.

సీతమ్మగారు అప్పుడే భోజనానికి కూర్చో బోతున్నారు.

"మామ్మా గాయత్రీ టీచర్ క్రింద పడుకుం టోందే పాపం. ఆవిడకి పడుకోడానికి మంచ మైనా లేదు" సానుభూతిగా అన్నాడు గణపతి.

"లేకపోతే నీకెందుకురా! డబ్బు వున్నప్పుడు కొనుక్కుంటుందిలే...." బత్తాయిపండంత పప్పు ముద్ద దోసెడు అన్నంలో కలుపుకుని అందులో బోలెడు నెయ్యి వంపుకుంటూ అన్నారు సీతమ్మగారు.

"ఆవిడ మంచం కొనుక్కునేవరకు నా మంచం ఆవిడకి యిచ్చేస్తానే!"

"స్థిమితంగా అన్నం తిననీయవుకదా!" పప్పుఅన్నం నిమ్మకాయంత ముద్దచేసి పులుసులో అద్దుకుంటూ అన్నారు సీతమ్మగారు.

"ఏం మామ్మా....యివ్వనా నేను క్రింద పడుకోగలను."

"అబ్బబ్బ! ఎంత చెప్పినా నీ మొండితనం నీదే ఇష్టం వచ్చినట్లు చెయ్యి నీ ఖర్మ!" అంటూ విసుక్కున్నారావిడ.

మామ్మ విసుగు గణపతిని బాధించలేదు.

వాడి లేత మనస్సులో వున్నది ఒకే ఒక కోరిక.- తనకి కష్టమైనా క్రింద పడుకున్నా - గాయత్రీ మేడమ్‌కి మంచం యివ్వాలి ఆవిడ కష్టపడకూడదు.

మరొక్క క్షణం అక్కడ నిలబడకుండా తన మంచం పట్టుకువెళ్ళి వీధి అరుగుమీద పెట్టి తలుపు తట్టాడు.

"ఎవరూ?" అంది గాయత్రి వీణ మీటినట్లు.

"నేను" అన్నాడు గణపతి.

మరో రెండు నిముషాల్లో గాయత్రీ మేడమ్ వచ్చి వీధి తలుపు గడియ తీసింది.

"మంచం తెచ్చాను మేడమ్" అన్నాడు గణపతి మెల్లగా.

"ఎందుకూ....?" అంది గాయత్రి ఆశ్చర్యంగా.

"మీరు క్రింద పడుకుంటున్నారని" అంటూ నాన్చేసాడు గణపతి.

"థ్యాంక్యూ! మరి నీకో? మీ యింట్లో రెండు మంచాలే వున్నట్లున్నాయి."

"ఫరవాలేదు మేడమ్ నేను క్రింద పడుకో గలను. మీరు మంచం కొనుక్కునేవరకు యీ మంచం వాడుకోండి" అంటూ గాయత్రివద్దని వారిస్తున్నా వినకుండా మంచం గదిలోపలకి తెచ్చి కిటికీ ప్రక్కగా వేసాడు గణపతి. గాయత్రి

6. మైక్రోస్కోప్ ద్వారా సూక్ష్మజీవులను కనుగొన్న వ్యక్తి....

ల్యూవెన్‌హాక్ (డచ్ దేశస్థుడు). 1683లో.

మేడమ్‌తో తనన్ని మాటలు మాట్లాడగలిగినందుకు అతడికి ఆశ్చర్యం కలిగింది. ఆనందమూ కలిగింది.

క్రిందవున్న బెడ్డింగు ఎత్తి మంచంమీద పరచాడు.

తనకోసం యింత శ్రమపడుతున్న గణపతిని చూస్తూంటే గాయత్రి హృదయం స్పందించింది. తనని అభిమానిస్తున్న తల్లీ తండ్రీ కరువైన గణపతికి తను కూడా తోడూ నీడుగా వుండి చదువులో మంచి మార్కులు తెచ్చుకునేలా చూడాలి అనుకుంది మనస్సులో.

"వెళ్ళొస్తాను మేడమ్" అంటూ తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయాడు గణపతి.

*

రోజులు గడుస్తున్నాయి.

ఇప్పుడు గణపతి ఆలోచనల కేంద్రం గాయత్రి. అతడి ఆలోచనలన్నీ గాయత్రి మేడమ్ చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. గాయత్రి పెరట్లోకి వెళ్ళందంటే చాలు ఒక్క అంగలో ఆమె కన్న ముందుగా వెళ్ళి నూతిలో చేద వేస్తాడు, గాయత్రికి అవసరమైన బజారు సరుకులన్నీ గణపతే తెచ్చి పెడతాడు. గాయత్రీ మేడమ్‌కి యిష్టమైన వస్తువులు సీతమ్మగారు కనుక చేసిందంటే అది బంగాళా దుంపలకూర కానీ, కంది పచ్చడి కానీ, కొబ్బరి పచ్చడి కానీ ఆకులో యింత పెట్టి గాయత్రీ మేడమ్‌కి యిచ్చి వచ్చాక గాని తాను తినడు, రోజు రోజుకీ గాయత్రీ మేడమ్ పట్ల గణపతికి గల అభిమానం మరింత దృఢమవుతూ వుంది.

ఆరోజు వుదయం గణపతి హోమ్ వర్కు చేస్తున్నాడు. ఎన్నిసార్లు చేసినా ఒక లెక్క అన్సరు సరిగా రావడం లేదు.

పుస్తకం పట్టుకుని గాయత్రి దగ్గరికి వెళ్ళాడు గణపతి.

"ఇలా తే-చూస్తాను." అంటూ లెక్క సరిచూడ సాగింది గాయత్రి.

మధ్యలో తలయెత్తి బుద్ధిమంతుడిలా చేతులు కట్టుకుని నిలబడ్డ గణపతిని చూసి, "నిలబడే వున్నావేం గణపతీ! కూర్చో." అంది గాయత్రి చిరునవ్వుతో.

"ఫరవాలేదు మేడమ్." అన్నాడు గణపతి నేల మీద కూర్చుంటే లెక్క కనిపించదన్న భయంతో.

"కాళ్ళు లాగుతాయి కూర్చో!" గాయత్రి మరో మారు హెచ్చరించడంతో నేల మీద కూర్చోబోయాడు గణపతి.

"క్రింద కూర్చుంటావేం గణపతీ – యిలా కూర్చో!" అంది గాయత్రి మంచం మీద చేత్తో తడుతూ.

"ఇలా యిక్కడ బాగానే వుంది మేడమ్." అన్నాడు గణతి నెమ్మదిగా.

"అక్కడ కూర్చుంటే నీకు లెక్క ఎలా కనిపిస్తుంది గణపతీ! యిలా కూర్చో." అంటూ గణపతి చెయ్యి పట్టుకుని లాగి తన ప్రక్కన మంచం మీద కూర్చో బెట్టుకుంది గాయత్రి.

గణపతికి ఏదో మాదిరిగా వుంది. గాయత్రికి కొంచం ఎడంగా జరిగి కూర్చున్నాడు గణపతి.

"నువ్వు చేసిన పద్ధతి కరక్టే గణపతి. బహుశా పుస్తకంలోని అన్సరే తప్పయి వుండొచ్చు." అంది గాయత్రి.

వూ కొట్టాడు గణపతి.

"గణపతీ! ఇంత తెలివైనవాడివే ఆ వేళ నేను


## చిహ్నాలు ఎందుకు?

"మతానుష్ఠానంలో చిహ్నాలు ఉపయోగింపబడుతున్నాయి. చిహ్నాలు మానవ హృదయాలను నంస్కరింపజాలినవి. ఆలోచనల సహజమైన వ్యక్తీకరణే చిహ్నాలు" —స్వామి వివేకానంద.

వివాహ మహోత్సవాలకు అవసరమయ్యే కొబ్బరి పప్పు (వివిధ రకాలు) అరిసెలు, పెద్ద జంతికలు, చిక్కటి పాలు, గట్టి పప్పు, వేయించిన పెనరపప్పు మొదలైనవి తయారు చేసి ఇస్తాము.

స్వీట్స్: బాదాం హల్వా, రసమలాయ్, బాదుషా, గులాబ్‌జామున్, మైసూర్‌పాక్, జాంగిరి, దూద్‌ఫేడా, మంగళూర్ పోళీ, కొబ్బరి పోళీ, రవాలడ్డు మొదలైనవి.

కారం: తట్టెవడలు, చేగోడీలు, చిళ్ళలు, పప్పుబిళ్ళలు, పాలకాయలు, మిక్చర్, సమోసా మొదలైనవి.

పప్పుపొడి, సాంబారుపొడి, మసాలా శనగలు, చంద్రకాంతలు మొదలైనవాటిని తయారు చేస్తాము.

**ది గ్రాండ్ స్వీట్స్ & స్నాక్స్**

24, 2-వ మెయిన్‌రోడ్, గాంధి నగర్, అడయార్

మద్రాసు-600 020 ఫోన్: 412557

★ ★ ★

కామధేను కో ఆపరేటివ్ సూపర్ మార్కెట్

తేనాంపేట, మద్రాసు.

## దోమలకు తైలం

దోమల బాధ ఎంత దారుణమైనదో అనుభవి స్తే గానీ తెలియదు. దోమలు కుట్టడంవలన మలేరియా వంటి వ్యాధులతో బాధపడటం సహజమైపోయింది. రాత్రి పడుకునేముందు ఈ తైలాన్ని కాళ్ళకు చేతులకు రాసుకుని పడుకుంటే దోమలు దగ్గరకు రావు. ఇలాంటి తైలాలు బజారులో అమ్ముతారు. వీటిని ఇంట్లోనే అతి సులభంగా తయారుచేసే విధానాన్ని ఇక్కడ వివరి స్తున్నాను. ఈ నూనెను కొద్దిగా తీసుకుని కాళ్ళకు చేతులకు ముఖానికి తేలిగ్గా రాసుకుని పడుకుంటే దోమలు దగ్గరకు రావు. అయితే దీనిని ఉపయోగించేటప్పుడు తైలం కళ్ళలో పడకుండా జాగ్ర త్తగా వుండాలి. ఈ నూనెను ఉపయోగించడంవలన చర్మానికి ఏ విధమైన హానీ కలగదు. దీనిని తయారుచేయడానికి కావల సిన వ స్తువులు :

అలివ్ ఆయిల్—మూడు కప్పులు, ఆయిల్ ఆఫ్ బెన్నిరాయల్—రెండు కప్పులు, గ్లిసరిన్—ఒక

# ఇవి మీరూ చేయగలరు!

కప్పు, అమోనియా—ఒక కప్పు.

ఒక పెద్ద సీసాలో పైన చెప్పిన వ స్తువు లన్నింటినీ తీసుకుని బాగా కలిసేటట్లు రూడించి కలపాలి. ద్రవాలన్నీ ఒకదానితో ఒకటి బాగా కలిసిపోయి ఒకే ద్రవంగా సమంగా వచ్చేంత వరకూ రూడించాలి. అన్నీ బాగా కలిసిన తర్వాత గట్టి మూతపెట్టి రెండురోజులపాటు అలాగే వుంచేయాలి. తర్వాత మళ్ళీ ఒకసారి బాగా రూడించి చిన్న సీసాలలోకి పోసి నిల్వచేసుకోవాలి. దోమలు కుట్టకుండా ఈ తైలం కాపాడుతుంది. అయితే ఈ తైలాన్ని ఉపయోగించేటప్పుడు కళ్ళల్లో పడకుండా జాగ్ర త్త వహించడం ముఖ్యం.

## ఫ్లై పేపర్

తయారు చేయడానికి కావసిన వ స్తువులు :

రోసిన్ మైనము—250 గ్రాములు, ఆముదము 100 గ్రాములు.

ముందుగా రోసిన్ మైనమును పొడిగా చేయాలి. ఆ పొడిని ఒక పాత్రలో తీసుకుని సన్నని మంట మీద పొయ్యిపై పెట్టాలి. మైనం పొడి పూ ర్తిగా కరిగాక ఆముదమును పోసి చేయి విడవకుండా కొడుతూ కలియపెడుతూ వుండాలి. ఆముదము, మైనపు ద్రవము రెండూ ఒకదానితో ఒకటి బాగా కలిసిపోయాక పొయ్యిపైనుండి దించేసి చల్లార నివ్వాలి. చల్లారిన తర్వాత సీసాలలో పోసి గట్టి మూతలు పెట్టి నిల్వ చేసుకోవాలి. ఈ మిశ్రమం జిగురువలె వుండాలి. మనకు ఈగల బాధ ఎక్కువగా వున్నచోట ఒక పేపరు మీదగానీ అట్ట మీదగానీ ఈ మిశ్రమాన్ని రాసి దానిపైన కొద్దిగా చక్కెరను చల్లి పెట్టాలి. అప్పుడు ఈగలు ఈ అట్టమీద వచ్చి కూర్చుంటాయి. అయితే ఆ చోటునుంచి కదలలేక ఎగరలేక అక్కడే చస్తాయి. ఈ విధంగా ఈగల బాధనుండి తప్పించుకోవచ్చును. —గార్ల సరస్వతి

---

ఎటెండెన్స్ పిలి స్తే ఎందుకు పలకలేదు నువ్వు?'' ఆత్మీయంగా అడిగింది గాయత్రి.

కాంతితో నిండివున్న ఆమె కళ్ళలో కళ్ళు కలపలేక తల వంచుకున్నాడు గణపతి.

గణపతి నుండి సమాధానం మరి రాబట్టలేనని గ్రహించిన గాయత్రి విషయం మార్చింది.

''మీ వూళ్ళో ఎన్ని దేవాలయాలు వున్నాయి గణపతీ?''

''రెండు'' తల వంచుకునే సమాధానం చెప్పాడు గణపతి. ''ఒకటి రామాలాయం. మరొకటి వేణుగోపాలస్వామి ఆలయం.''

''మరి హనుమంతుడికో?''

ప్రత్యేకంగా ఏమీ లేదు. రాములవారి ఆలయం లోనే వున్నాడు హనుమంతుడు కూడా.''

''ఊ. సినిమాహాల్స్ ఎన్ని వున్నాయి—?''

''రెండు.''

''అంటే భ క్తీ-ర క్తీ రెండూ: రెండు నిష్ప త్తిలో వున్నాయన్నమాట మీ వూళ్ళో—'' అంటూ కిల కిలా నవ్వింది గాయత్రి.

వెన్నెల్లో సెలయేటి వొడ్డున వున్నట్లు చల్లటి వెన్నెలలాంటి చిరునవ్వులో తడుక్కు మన్న ఆమె పలువరుసని చూసి తనూ వో వెర్రి నవ్వు నవ్వేడు. అలా నవ్వాననిపించింది సెలయేటి గల గలని పోలిన గాయత్రి నవ్వు విన్నాక.

'' గణపతీ యీ వూళ్ళో మంచి అందమైనస్థలం ఏదేనా వుందా?'' కుతూహలంగా అడిగింది గాయత్రి.

''ఎందుకు లేదు మేడమ్ — వుంది-'' వుత్సా హంగా అన్నాడు గణపతి. ''వేణుగోపాలస్వామి ఆలయం ప్రక్కగా వంశీనది ప్రవహిస్తోందిగా! అక్కడ ఎంత అందంగా వుంటుందనీ! ఆ నది వొడ్డున యిసుకలో కూర్చుంటే సాయంకాలం ఎంత హాయిగా ఎంత ఆనందంగా వుంటుందనీ....! పౌర్ణమినాటి అర్థరాత్రి అక్కడ వేణుగోపాలుడి మురళి వినిపిస్తుందని మా వూళ్ళో చెప్పుకుంటారు. బృందావనంలో లాగే వేణుగోపాలుడు గోపికలతో రాసక్రీడ జరుపుతాడుట'' వూపిరి బిగబట్టి ఏక బిగిని చెప్పుకు పోయాడు గణపతి.

అంతావిని మరోమారు కిలకిలా నవ్వింది గాయత్రి.

''మీ వూళ్ళో వాళ్ళకి వేరే పనేం లేదూ! ఇలాంటి పుక్కిటి పురాణాలు చెప్పుకోవడమే!''

''అది సత్యం కనుకనే అంతా చెప్పుకుంటారు మేడమ్.'' కొంచం చిన్నబుచ్చుకుని అన్నాడు గణపతి.

''అయితే ఎప్పుడో ఒకసారి వెళ్ళి ఆ దేవాల యాన్ని చూడాలి.'' అంది గాయత్రి.

అలాగే మేడమ్ వెడదాం'' అనేసాడు గణపతి.

రెండ్రోజుల తరువాత సాయంకాలం గాయత్రి మేడమ్‌ని తీసుకుని వేణుగోపాలస్వామి ఆలయా నికి, రామాలాయానికి వెళ్ళారు. ఆ రోజు గణపతి జీవితంలో మరపురాని మధురమైన రోజు. ముఖ్యంగా వేణుగోలస్వామి ఆలయం, వంశీ నది వొడ్డున కూర్చుని గాయతీ మేడమ్ తనూ కబుర్లు చెప్పుకోవడం గణపతి ఎన్నడూ మరచిపోలేడు. ఆ ఇసుకలో గాయత్రి చిన్న పిల్లగా మారి గణపతితో పాటుగా పిచ్చుక గూళ్ళు కట్టింది. గణపతికి తెలియని ఎన్నో సంగతులు చెప్పింది. నదిమీంచి చల్లటి గాలులు వీస్తూంటే సూర్యా స్త మయం చూడటానికి ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది. ఆ రోజేకాదు. ఆ తరువాత ఎన్నో సార్లు గాయత్రి మేడమ్, గణపతి ఆలయానికి వెళ్ళారు. సాయం సంధ్యని, ప్రకృతి శోభని అనుభ వించారు. గాయత్రి మేడమ్ కనుసన్నల్లో మెలుగుతూ వుండటమే తన జీవిత పరమావధిగా భావించాడు గణపతి. [సశేషం]